VISALAANDHRA VIJAYAWADA PHONE No 376

నేడే చూడండి !
విజయవాడ-శేష్‌మహల్, రాజమండ్రి-విజయ
రోజూ 3 ఆటలు ఆదివారం 4 ఆటలు
క నై ఛ యా రాజ్‌కపూర్ నూతన్
లలితాపవార్, ఓంప్రకాశ్
మ్యూజిక్ శంకర్ జైకిషన్
Release: RAMBHAI PATEL & SONS Vijayawada 2
త్వరలో గుంటూరు - హరిహర మహల్

విశాలాంధ్ర

4 పేజీలు 6 నయాపైసలు రిజిష్టరు నెం 193
సంపుటి 8] విజయవాడ • 5 సెప్టెంబరు 1959 • శనివారం [సంచిక 148

అశోకా ఆమ్లా రత్నత్రయము
అశోకా ఆమ్లా హేరాయిల్ పొమేడ్ బ్రిలియంటైన్
నల్లని కురులకు, చల్లనిగుణముకకు
సాటిలేనివని ప్రఖ్యాతిగాంచినది



విజయ కెమికల్స్, మద్రాసు

బెంగాల్ ఆహార సమస్యా పరిష్కారానికి ప్రధాని నెహ్రూ షరతు

కమ్యూనిస్టుపార్టీ ముందు ఉద్యమాన్ని విరమించుకోవాలంటూ రాజ్యసభలో ప్రకటన

ప్రధాని కలకత్తా సందర్శించ వలసిందిగా శ్రీ భూపేష్‌గుప్త విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

పశ్చిమ బెంగాల్ ఆహారసమస్య పరిష్కారానికి ఏ చర్యలైనా తీసుకోవాలంటే అందుకు ప్రథమ చర్యగా అక్కడి ఆహార ఆందోళనోద్యమాన్ని కమ్యూనిస్టుపార్టీ విరమించుకోవాలని ప్రధాని నెహ్రూ నేడొక షరతు పెట్టారు ఈ విషయాన్ని ఆయన రాజ్యసభలో చెప్పారు

ప్రధాని నెహ్రూ కలకత్తా సందర్శించవలసిందిగా కమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా చేసిన విజ్ఞప్తిని ప్రస్తావిస్తూ ప్రధాని యింకా యిలా అన్నారు ...

"కలకత్తా వీధుల్లో జరిగే హత్యాకాండను మీరు ఖండిస్తారా?" అని అడిగారు

తర్వాత ఆహారమంత్రి ఒక ప్రకటన చేస్తూ, ...

బెంగాల్లో కేంద్రం జోక్యానికి లోక్ సభలో తీర్మానాలు

కమ్యూనిస్టు సభ్యుల వాకౌట్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

బెంగాలు ప్రజల ప్రయోజనాలను రక్షించేందుకు కేంద్రం ఆ రాష్ట్రంలో జోక్యం చేసుకోవాలని కొంతమంది కమ్యూనిస్టు సభ్యులు వాయిదా తీర్మానాలు ప్రతిపాదించారు వాటిపై జరిగిన చర్చలో సభలో చాల ఉద్రిక్త దృశ్యాలు ఏర్పడ్డాయి ...

బెంగాల్ ఆహార సమస్యా పరిష్కారానికి సూచనలు

శ్రీ ఏ. కె. గోపాలన్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

...

కలకత్తాలో హర్తాళ్, రైల్వే అధికారుల ప్రకటన

కలకత్తా, సెప్టెంబరు 3

...

భారత-చైనా సరిహద్దు ఘటనలపై రాజాజీ వ్యాఖ్య

మద్రాసు, సెప్టెంబరు 3

...

రైల్వే బోర్డువారి ప్రపంచ వ్యాపిత టెండర్లు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

...

భిన్న సాంఘిక వ్యవస్థలు : సహజీవనం

సుసాధ్యమేనని కృశ్చేవ్ పునరుద్ఘాటన

మాస్కో, సెప్టెంబరు 3

విభిన్న సాంఘిక, రాజకీయ వ్యవస్థలమధ్య సహజీవనం సుసాధ్యమేనని తాను నమ్ముతున్నానని సోవియటు ప్రధాని కృశ్చేవ్ నేడు పునరుద్ఘాటించారు

క్రెమ్లిన్‌లోని సోవియట్ మిలిటరీ అకాడమీకి చెందిన పట్టభద్రుల నుద్దేశించి మాట్లాడుతూ ఆయన పైవిధంగా చెప్పారు

కృశ్చేవ్ యింకా యిలా అన్నారు ...

"సోవియటు యూనియన్ కమ్యూనిజంవైపు పురోగమిస్తున్న కొద్దీ, సోషలిస్టు శిబిరం నానాటికి మరింత బలాన్ని పుంజుకుంటున్న కొద్దీ, అంతర్జాతీయ వివాదాలను యుద్ధం ద్వారానే పరిష్కరించుకునే విధానానికి స్వస్తి చెప్పడానికి తగ్గ సరికొత్త అవకాశాలు ఏర్పడతాయ"ని కృశ్చేవ్ పేర్కొన్నారు

సహకార వ్యవసాయ వ్యతిరేక ప్రచారం

ఎదుర్కోవలసిందిగా శ్రీమతి ఇందిర

హైదరాబాదు, సెప్టెంబరు 4

...

పశ్చిమ బెంగాల్‌పై కాంగ్రెసు అధిష్ఠానవర్గ చర్చలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

ఈనెల 5, 6 తేదీల్లో అఖిల భారత కాంగ్రెసు కార్యవర్గం ఇక్కడ సమావేశమై పశ్చిమ బెంగాల్లో ఆహార పరిస్థితిని, కలకత్తా ఆందోళనను గురించి చర్చించబోతోంది

పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి శ్రీ బి సి రాయ్ హాజరు కాబోవటం లేదుగాని ఒక వివరమైన నివేదికను పంపనున్నారట ...

పశ్చిమ బెంగాల్ కాంగ్రెసువారి ఎత్తు

సరిహద్దు సంఘటనలసాకు

...

"చైనా సామ్రాజ్యవాద ఏజెంటు" అన్న మాటలతో పోస్టర్లు కూడా వెడుతున్నారు ఇందు నిమిత్తం వారు ప్రత్యేకంగా సభలు కూడా ఏర్పాటు చేస్తున్నారు (పి టి ఐ)

భారత దేశానికి చైనా జవాబు

భారతదేశమే దురాక్రమణ జరిపినట్లుగా సమాధానం వచ్చిందని రాజ్యసభలో శ్రీనెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 4

చైనా భారతదేశంపై దురాక్రమణ చేయలేదనీ, చైనా సరిహద్దులను భారతదేశమే అతిక్రమించిందనీ భారత ప్రభుత్వానికి చైనా సమాధానం పంపిందని శ్రీ నెహ్రూ నేడు రాజ్యసభలో వెల్లడిచేశారు

నేపాల్ ప్రాంతంలో చైనా సైనికులు చొరబడినందులకుగాను భారత ప్రభుత్వం తెలిపిన నిరసనకు చైనా ప్రభుత్వం యీ సమాధానం ఇచ్చిందని శ్రీ నెహ్రూ చెప్పారు

... దీర్ఘ సమాధానంలో 'వాదనలు' న్నాయని శ్రీ నెహ్రూ తెలియజేస్తూ, ఇంకా ఈవిధంగా అన్నారు

"చైనా సమాధానాన్ని ...

సరిహద్దు ఘటనలు

శ్రీ చింతామణి దేశముఖ్

మనీలా, సెప్టెంబరు 3

సరిహద్దు ప్రాంతాల్లో భారత-చైనా సైనికులు ఘర్షణపడినంత మాత్రాన చైనా వారు భారత దేశంపై ...

హౌరా, కలకత్తాల్లో ప్రశాంత పరిస్థితి

కలకత్తా, సెప్టెంబరు 4

...

కలకత్తాలో సైన్యాల గస్తీ

మళ్లీ పోలీసు కాల్పులు : ఆరుగురి ఆహుతి

కలకత్తా, సెప్టెంబరు 3

కలకత్తాలోని హౌరా తదితర పారిశ్రామిక ప్రాంతాల్లో ఆహార ప్రదర్శకులను అణచివేయడానికి సాయుధ సైనికదళాలను నేడు నగరంలోకి రప్పించారు ఈవేళ మరల పోలీసులు యాభైసార్లు కాల్పులు జరిపారు అరుగురు చనిపోయారని మొదటి వార్త చేరింది

సాయంత్రం అయిదు గంటలనుండే సైనిక దళాలు నగరంలో తిరగడం ప్రారంభించాయని అధికారికంగా తెలుపబడింది ...

హర్తాళ్ జయప్రదంగా జరిగిందనీ, అయితే ఎక్కడా పెద్దగా ఘర్షణలు జరగలేదనీ తెలుస్తోంది

కలకత్తా నగరంలో మాత్రం నేడు అయిదుచోట్ల పోలీసులు కాల్పులు జరిపారు ఉత్తర కలకత్తాలో నాలుగు చోట్ల, దక్షిణ - పశ్చిమ ప్రాంతంలో ఒకచోట పోలీసు కాల్పులు జరిగాయి ...

ఇంతవరకు మృతుల సంఖ్య 19

...

ఎగువ సీలేరు ప్రాజెక్టు పథకం

ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయానికి ఒరిస్సా యింజనీర్లు అంగీకారం తెలపలేదని ఒరిస్సా ముఖ్యమంత్రి

భువనేశ్వర్, సెప్టెంబరు 3

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నేడు రాష్ట్ర శాసనసభలో మాట్లాడుతూ, ఇటీవల హైదరాబాద్‌లో జరిగిన జలవిద్యుత్ విషయాలకు సంబంధించిన మహాసభలో ...

ఆ విషయాన్నిగూర్చి శాసనసభ చర్చించాలని కమ్యూనిస్టు సభ్యులు వాయిదా తీర్మానాలను ప్రతిపాదించారు

శ్రీ మెహతాబ్ యింకా యిలా అన్నారు ఆంధ్ర ప్రభుత్వం ప్రతిపాదించిన ఎగువ సీలేరు జలవిద్యుత్ ...

వికారి నామ సంవత్సర
భాద్రపద శుద్ధ
తదియ తె 3-39
హస్త రా 1-4

విశాలాంధ్ర

శనివారం 5-9-1959

ప్రజావాణి

బెంగాల్ ప్రభుత్వ ఆహార విధానానికి నిరసనగా రాష్ట్ర ప్రజలు సాగిస్తున్న పోరాటం రోజు రోజుకూ ఉచ్ఛస్థాయి నందుకుంటున్నది. చౌకడిపోల ద్వారా సరసమైనధరలకు తిండి గింజలు అందించాలని, దొంగ మార్కెటుదార్లకు రక్షణ ఇస్తున్న రాష్ట్ర ఆహారమంత్రి పి సి సేన్ రాజీనామా ఇవ్వాలని బెంగాల్ ప్రజలు ఏకకంఠంతో కోరుతున్నారు.

ప్రజావాణిని నిర్బంధ విధానంద్వారా అణచి వేయాలని రాష్ట్రప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఆహారాందోళన సందర్భంలో రాష్ట్ర మంతటా 7 వేలకు పైగా ప్రతిపక్షం వారిని ప్రభుత్వం అరెస్టుచేసింది. ప్రజలపై తుపాకులు కాల్చటం, లాఠీలు ప్రయోగించటం నిత్యకృత్యమైంది.

ఇందుకు నిరసనగా సెప్టెంబరు 3 వ తేదీన కలకత్తాలోను, బెంగాల్ రాష్ట్రం అంతటాను ప్రజలు సర్వవ్యాపిత సమ్మె చేశారు. అరవైలక్షల జనాభా గల కలకత్తాలోని పౌర జీవితం అంతా 24 గంటల పాటు స్తంభించిపోయింది. రైళ్ళు, ట్రాములు, బస్సులు, విమానాలన్నీ ఆగిపోయాయి.

రాష్ట్ర కాంగ్రెసు మంత్రి వర్గానికి ప్రజల కోర్కెలను, కోర్కెల వెనుక గల తీవ్ర [illegible] జ్ఞానము [illegible] వెంటనే తమ [illegible] మార్చు [illegible] విధ [illegible] శాలైన ఆహార [illegible] రాజీనామా యిప్పిం [illegible] కాని బి సి రాయ్ [illegible] విరుద్ధంగా సైన్యం [illegible] యంతో ప్రజా వెల్లువను అణచివేయాలని చూస్తున్నాడు.

కలకత్తానగరంలో సైన్యం ప్రవేశించింది. పోలీసులు ప్రజలపైన విచ్చలవిడిగా కాల్పులు సాగిస్తున్నారు. గత కొలది రోజులలో జరిగిన కాల్పుల ఫలితంగా మొత్తం 19 మంది మరణించారు. పెక్కుమంది గాయపడ్డారు.

బెంగాల్ రాష్ట్రమంతటా అట్టుడికినట్లు ఉడికిపోతున్నా కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ ఎట్టి జోక్యం కలిగించుకోలేదు. కేంద్ర ఆహార మంత్రి పాటిల్ పదవీ ప్రమాణం చేసే నాడు గాని ఆహార సమస్య అతి తీవ్రరూపం ధరించిన బెంగాల్ రాష్ట్రానికి స్వయంగా వెళ్ళి పరిస్థితులను ఇంతవరకూ పరిశీలించలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఆహ్వానించక ముందే పోవటమా లేదా అనే గుంజాటనలో ఉన్నారని కూడా తెలుస్తున్నది.

ప్రధాని నెహ్రూ లోక్‌సభలో కలకత్తా ఘటనలపై ప్రసంగిస్తూ సైన్యాలు నగరంలోకి ప్రవేశించాయా లేదా అన్న విషయానికి పరిమిత మైనా లేగాని, బెంగాల్ అంతటా నేడు వెల్లివిరుస్తున్న 'ప్రజా వెల్లువ'ను గురించి ప్రస్తావించలేదు. కేరళలో కుల మతశక్తుల ప్రోత్సాహంతో జరిగిన అల్లరులకు 'ప్రజావెల్లువ' అని నామకరణంచేసిన ప్రధాని నెహ్రూ, బెంగాల్ అంతటా ఆహార సమస్యపై వెల్లివిరుస్తున్న నిజమైన 'ప్రజా వెల్లువ'ను గుర్తించ నిరాకరిస్తున్నారు.

అంతేకాదు, కమ్యూనిస్టు పార్టీ ముందుగా ఆహార ఆందోళనను విరమిస్తేనే తాను బెంగాల్ ఆహారసమస్య పరిష్కారానికి కృషిచేస్తానని నెహ్రూ రాజ్యసభలో ప్రకటించారు. ఒక ప్రజాఉద్యమాన్ని ఏదో ఒకపార్టీ ప్రారంభించిన ఆందోళనగా నెహ్రూ చిత్రించటం సరికాదు.

ఆహారధరల తగ్గుదలకై బెంగాల్‌లో సాగుతున్న ఆందోళనకు స్వామీ వారం సంఘం నాయకత్వం వహిస్తున్నది. ఈ సంఘంలో ప్రజా సోషలిస్టు పార్టీ మినహా, రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఉన్నాయి. కనుక బెంగాల్‌లో నేడు సాగుతున్న ఆందోళన ఏదో రాజకీయ ఉద్దేశాలతో సాగుతున్న ఆందోళన కాదు. బెంగాల్ ప్రభుత్వం మొత్తంగా రాజీనామా ఇవ్వాలనే కోర్కె కూడా ఈ ఆందోళనలో వ్యక్తం కావడంలేదు.

రాష్ట్ర ఆహార విధానాన్ని మార్చాలని, ఆహారమంత్రి సేన్ రాజీనామా ఇవ్వాలని మాత్రమే బెంగాల్ ప్రజలు కోరుతున్నారు. పోలీసులు, సైనికులు ఎంత రెచ్చగొట్టినా ప్రశాంతంగా ఉద్యమాన్ని కొనసాగించవలసిందిగా ప్రజలకు ప్రతిపక్షపార్టీలు పదే పదే విజ్ఞప్తులు చేస్తున్నాయి.

కేంద్ర ప్రభుత్వం ఇకనైనా ఎట్టి ఆలస్యం కాకుండా బెంగాల్ వ్యవహారాలలో జోక్యం కల్పించుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఆహార విధానాన్ని మార్పించి, చౌకగా ప్రజలకు తిండిగింజలు లభించేట్లు చూడాలి. ప్రతిష్ఠకై పెనుగులాడక రాష్ట్ర ఆహార మంత్రిని పదవినుండి తొలగించాలి.

సకాలంలో ఈ చర్యలు తీసుకుని బెంగాల్ ప్రజావాంఛను కేంద్రం మన్నించాలని కోరుతున్నాము.

శ్రీ నంబూద్రిపాద్ ఊరేగింపుపై దాడి

పోలీసులమౌనం - విమోచన సమర సమితివారి అసభ్య ప్రదర్శనలు

(విశాలాంధ్ర విలేఖరి)

తిరువనంతపురం, సెప్టెంబరు 2

శ్రీ నంబూద్రిపాద్‌ను ఆహ్వానించేందుకు తిరువనంతపురంలో విజా [illegible] ఉండి, కరామన వస్తున్న ఊరేగింపుపై నగరమధ్య భాగంలో విమోచన సమర సమితివారు దాడి చేశారు. విమోచన సమర సమితివారు ఊరేగింపుపై రాళ్ళతో దాడిచేయడం వలన చాలమందికి దెబ్బలు తగిలాయి. తిరువనంతపురంలో ఒక భాగమైన కరామన ప్రాంత ప్రజలు ఈ ఆహ్వానాన్ని ఏర్పాటు చేశారు. విజాపంగడి నుండి ఊరేగింపుబయలుదేరి, బహిరంగ సభకు పోయేదారిలో స్థానిక పి యస్ పి, విమోచన సమర సమితివారు చీపుళ్ళు, చిరిగిన దుప్పట్లూ, పాత చెప్పులనూ ప్రేలాడగట్టారు. అంతేకాక తిరువనంతపురంలో జరిగిన కాల్పుల్లో చనిపోయినవారి ఫొటోలను ప్రేలాడదీశారు. ఈ చనిపోయినవారు నంబూద్రిపాద్‌ను ప్రశ్నిస్తున్నట్టుగా చాల నీచమైన ప్రశ్నలు అనేకం వ్రాశారు.

విమోచన సమరసమితివారు ఈ ఊరేగింపుపై దాడి చేస్తారని పెద్ద పుకారుగా ఉన్నప్పటికీ, ఈ ఊరేగింపు సన్నాహకులు పోలీసులకు ముందుగానే రిపోర్టు చేశారు. దాడి జరిగినపుడు పోలీసులక్కడ ఉండికూడ దాడిని నివారించడానికి ఏ రేమీ ప్రయత్నం చేసుకోలేదు. ఆ దాడిలో శ్రీ నంబూద్రిపాద్‌కు, శివానందానికి గాయాలు తగిలాయి. ఈ ఊరేగింపును చూడడానికి వచ్చిన ప్రజలు చెల్లాచెదురయ్యారు.

విమోచన సమరసమితి వారు చేసిన దాడికి, ప్రేక్షకులు పారిపోతూంటే, వారిని పోలీసులు లాఠీ ఛార్జీ చేసినట్లుగా తెలియవచ్చింది. కాని, పోలీసులు ఎవరిని అరెస్టుచేశారు అనేదిగా ఇంతవరకూ తెలియదు.

ఆ తరువాత ఏ సంఘటనా జరుగకుండానే, ఊరేగింపు బహిరంగసభ జరిగిపోయింది.

దారిపొడవునా శ్రీ నంబూద్రిపాద్‌కు ప్రజలు తమ స్వాగతాన్ని చెప్పారు. కరామనలోగల దాదాపు వందయిండ్లవారు తమ ఇంటిలు శ్రీ నంబూద్రిపాద్‌కు హారతు లిచ్చారు. దారిపొడవునా, శ్రీ నంబూద్రిపాద్‌కు 'సుస్వాగతం' అన్న బోర్డులతో [illegible] సభకు అసంఖ్యాకంగా ప్రజలు వచ్చారు.

తమిళనాడు కమ్యూనిస్టు నాయకులు శ్రీ జీవానందం ప్రసంగిస్తూ, కేరళ ప్రజలకు అభినందనలు తెల్పుతూ తన రాజకీయ జీవితంలో కమ్యూనిస్టు నాయకుని ఇంత పెద్దఎత్తున ఘన సన్మానం చెయ్యడం తాను చూడలేదన్నారు. ఆయన రెండు గంటలసేపు ప్రసంగించారు.

విమోచన సమర సమితివారూ, తదితర కమ్యూనిస్టు వ్యతిరేక పక్షాలవారూ ప్రదర్శించిన అసభ్యమైన సంస్కృతినీ, వారు చేసిన దాడినీ జీవానందం నిశితంగా ఖండించారు. కమ్యూనిస్టు వ్యతిరేకులు ప్రదర్శించి నేనుక సంస్కృతి అనుకుంటే, అది స్మశాన సంస్కృతి తప్ప మరేమీ కాదనీ, భగవద్భక్తులమని చెప్పుకొనే పట్టం తానుపిళ్ళై, పద్మనాభన్ కొలువై మనుష్యులు పద్మనాభన్ గుడివుండు ఈ విధంగా చేయడం ఏ విధమైన సభ్యతో తనకు తెలియుటలేదన్నారు.

శ్రీ జీవానందం ఇంకా ఈ విధంగా ప్రసంగించారు.

ఈరాష్ట్రాన్ని గవర్నరు పాలిస్తున్నారా? గవర్నరు పాలిస్తూంటే, ఆయన పౌరజ్ఞానం ఏమైపోయింది?

నగరం మధ్యలో, పగటిపూట నుండి ప్రవ్విసపు పేలాలు ప్రముఖంగా ప్రేలాడదీశారు. ఏ మాత్రం పౌరధర్మాన్ని గుర్తించినా, అట్టి అసభ్యకర ప్రదర్శనను ఆయన తొలగించి ఈ దేవాలే పోలీసులతోకూడా పౌరజ్ఞానం వృద్ధిపోయిందా?

శ్రీ నెహ్రూ మద్రాసు వచ్చినపుడు, నిజాదాలిచ్చినందుకే, పోలీసులు ప్రజలను బాదారే? ఇక్కడ చెప్పులనూ, చీపురు కట్టలనూ, ఫుర్రెలనూ, ఎల్లజెండా నూ ప్రముఖంగా ప్రదర్శించనీయడమే గాక, పోలీసులు ఆ ప్రదర్శను నివారించడానికి కూడ ప్రయత్నం చేయలేదే?

కేరళ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రతిపక్షాల ఉద్యమం ఎడ అవలంబించిన వైఖరిని, బెంగాలులో కాంగ్రెసు ప్రభుత్వం ఆహారోద్యమంపట్ల అవలంబిస్తున్న వైఖరినీ పోల్చి చూడండి. అంతేకాక, కమ్యూనిస్టులు తమ ప్రత్యర్థులపట్ల ఏవిధంగా ప్రవర్తిస్తున్నారో, ప్రత్యర్థులు కమ్యూనిస్టుల పట్ల ఎట్లా ప్రవర్తిస్తున్నారో పోల్చి చూడడి. పద్మనాభ ను అతని అనుయాయులు [illegible]

వివిధ ప్రతినిధులతో గవర్నర్ సమావేశం

కేరళలో శాంతి భద్రతలపై చర్చ

తిరువనంతపురం, సెప్టెంబరు 3

రాష్ట్రంలో శాంతి భద్రతలగురించీ, రాబోయే ఎన్నికలను గురించీ చర్చించేందుకు కేరళ గవర్నరు అన్ని రాజకీయపార్టీల వారితో సమావేశమయ్యారు.

ఆ సమావేశంలో కమ్యూనిస్టు ప్రతినిధులుగా శ్రీ నంబూద్రిపాద్, శ్రీ అచ్యుతమీనన్, శ్రీ గోవిందన్ నాయర్ పాల్గొన్నారు. కాంగ్రెసు తరఫున శ్రీ చాకో, శ్రీ ఎ యస్ జాన్, పి యస్ పి తరఫున శ్రీ పట్టంతాను పిళ్ళై, ముస్లింలీగ్ తరఫున మహమ్మద్ కోయా, ఆర్ ఎస్ పి తరఫున శ్రీ శంకరన్ నాయర్, శ్రీ బాలకృష్ణన్, విమోచన సమర సమితి తరఫున శ్రీ మన్నాత్ పద్మనాభన్‌లు పాల్గొన్నారు.

ఈ సమావేశానంతరం, రాజభవన్ నుండి ఒక ప్రకటన వెలువడింది.

గవర్నరు సెప్టెంబరు 3 న ముఖ్య రాజకీయపార్టీల ప్రతినిధులను సమావేశపరిచినట్లూ, సమావేశంలో గవర్నరు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో ఉద్రిక్తతను తగ్గించి, ప్రశాంత వాతావరణాన్ని సృష్టించడానికి ఆయన విజ్ఞప్తి చేసినట్లూ ఆ ప్రకటనలో ఉంది.

5వ షెడ్యూలు వర్గాల్లోనూ పునః పరిశీలింపబడిన ఎన్నికల జాబితాల్లో లోపాలున్నట్లూ లోపాలు లేకుండా తుదకు ఎన్నికల జాబితాలను తయారుచేయించ వలసిందిగా రాజకీయపార్టీలు కోరినట్లూ ఆ ప్రకటనలో ఉంది.

రాజకీయ పార్టీల ప్రతినిధులు వెలిబుచ్చిన అభిప్రాయాలను, ఎన్నికల కమీషనరుకు తాను తెలియజేస్తానని గవర్నరు చెప్పారు.

నాగార్జునసాగర్ కార్మిక వివాదం

హత్యా పుకార్లు లేవదీసి అల్లర్లు లేవదీసే యత్నం

నాగార్జున సాగర్‌లో ఐ. యన్. టి. యు సి. వికృత చర్యలు

విజయపురి, సెప్టెంబరు 4

నాగార్జునసాగర్‌లోని సమ్మె విరమింపబడినా, కంట్రాక్టర్లు 31 వ తేదీ నుండి కొన్ని భాగాలలో లాకౌట్‌ను కొనసాగించుతూ వచ్చారు. కార్మిక నాయకులకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చినా పరిస్థితి మారలేదు. పైపెచ్చు ఐ యన్ టి యు సి వారి విచ్ఛిన్నకర చర్యలు నానాటికి వికృత రూపం దాల్చుతున్నాయి.

నిన్నరాత్రి పది గంటలకు ఆరెస్సై అనుమతిని, యూనియన్ ఆఫీసుకు వచ్చి కార్మిక నాయకుడు శ్రీ అప్పిరెడ్డిని చారిగాంచి ఎవరో చంపి వేశారని కల్పించి చెప్పాడు. ఈ వార్తకు ఆందోళన చెంది, అన్ని కాలనీల నుండి 5 వేలమంది కార్మికులు ప్రోగయి, వెతకడానికి బయలు దేరారు. ఈలోగా మరికొందరు పోలీసు స్టేషన్‌కు ఫోను చేసి, కార్మికులు ఐ యన్ టి యు సి ఆఫీసుపై దాడిచేశారని చాకలి కొండయ్యను చంపారని చెప్పారు. కలెక్టర్, డి యస్ పి పోలీసులు వచ్చి కార్మికులు, చెప్పేది వినకుండానే, లాఠీచార్జీకి, కాల్పులకు సిద్ధమయినట్లు కన్పడ్డారు.

రైట్ బ్యాంక్ కుపోయిన శ్రీ అప్పిరెడ్డి తిరిగివచ్చిన తర్వాత కార్మికులు ఎక్కడివారక్కడికి వెళ్ళిపోయారు.

చాలా అల్లర్లు జరగబోతున్నవని 144 జారీచేస్తున్నామని మేజిస్ట్రేట్ గారన్నారు.

ఇదంతా కంట్రాక్టర్లు, ఐ యన్ టి యు సి కార్మికులకు ట్రలేనని అధికారులకు శ్రీ అప్పిరెడ్డిగారు వివరించారు. ప్లాను ప్రకారం చేస్తున్న ఈ రౌడీ చర్యలను అరికట్టవలసిందని కోరారు.

కేరళ విద్యాబిల్లుపై ప్రతినిధుల సమావేశం

సెప్టెంబరు 9 న

తిరువనంతపురం, సెప్టెంబరు 3

కేరళ విద్యాబిల్లుకు సంబంధించిన వారి ప్రతినిధుల సమావేశాన్ని కేరళ [illegible] సెప్టెంబరు 9 న ఏర్పాటు చేశారు. ఆ బిల్లులో వివాదాంశాలను గురించి, ఆ యా వ ప్రతినిధులతో [illegible]

లావోస్ పరిస్థితిపై ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

రాజ్యసభలో లావోస్ పైజరిగిన చర్చలో లావోస్‌దేశానికి అమెరికా యుద్ధ పరికరాలను, మిలిటరీ ఉద్యోగులను పంపుతోందా అనీ, అది జెనీవా ఒడంబడికను ఉల్లంఘించడం కాదా అనీ శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించారు.

దానికిప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ సమాధానమిస్తూ లావోస్ బయటనుంచి యుద్ధ పరికరాలు చేరుతున్నాయనే ఫిర్యాదులు, ప్రతి ఫిర్యాదులు అనేకం వస్తున్నాయనీ, కాని యథార్థస్థితిని గురించి భారతదేశం ఏమీ చెప్పగలస్థితిలో లేదనీ, అలాంటి జోక్యమే వుంటే దానిని పరిశీలించి, పరిశీలించి, అంచనా వేసినపుడే అది జెనీవా ఒడంబడిక యొక్క లక్ష్యాన్ని ఉల్లంఘించినదని చెప్పగలమనీ అన్నారు. వాస్తవ విషయాలేమీ తెలియకుండా ఏ అభిప్రాయాన్నీ ఇవ్వలేకున్నామన్నారు.

అంతకుముందు శ్రీ దివాన్ చమన్‌లాల్ అడిగిన ప్రశ్నకు సమాధాన మిస్తూ, రెండువారాల వ్యవధి తర్వాత తిరిగి లావోస్ ఉత్తర రాష్ట్రాలలో పోరాటం ఆరంభమయినట్లు ఆ రాజ్య ప్రభుత్వ ప్రకటన తెలుపుతోందనీ, జెనీవా ఒప్పందపు అంశాలకు లోబడి సామరస్య ప్రయత్నాలు చేయవలసిందనీ జెనీవా సమావేశపు ఉభయ అధ్యక్షులు, ఐరాస ప్రధాన కార్యదర్శికీ, లావోస్, వియత్నాం ప్రధాన మంత్రులకూ మనప్రధాని శ్రీ నెహ్రూ సందేశాలు పంపారనీ, గత జూన్ నెల ఆరంభం నుంచీ ఆ ఉభయ అధ్యక్షులూ యీ పరిస్థితిపై చర్చలు జరుపుతున్నారనీ విదేశాంగశాఖ ఉపమంత్రి శ్రీమతి లక్ష్మీమీనన్ తెలిపారు.

శ్రీ భూపేష్‌గుప్త జెనీవా ఒప్పందానికి భిన్నంగా వుండే కొన్ని ప్రయత్నాలు చేయడానికి కొన్ని రాజ్యాలు ఉద్దేశించడంలేదా?

శ్రీ నెహ్రూ చాలా రాజ్యాలకు అలాంటి ఆసక్తి వుంది. ప్రపంచ స్థితిగతులలో చేటి కిస్తాం అనేకం ఇరుగు [illegible] బయటివారు జోక్యం కలగజేసుకోవడంతో చిక్కుతున్నాయి.

విదేశీయులకలిపి ఒకనిని లావోస్‌కు పంపే ప్రతిపాదనను గురించి అడుగగా శ్రీ నెహ్రూ అలాంటి ఖచ్చితమైన ప్రతిపాదన ఏదీ లేదన్నారు. అమెరికా కొంత మంది మిలిటరీ ఉద్యోగులను లావోస్‌కు పంపిందనీ, అయితే అది ఫ్రెంచి వారి స్థానంలో నేనని అంటున్నారనీ, ఏదో కొంత మిలిటరీ పరికరాలు కూడా అక్కడకు చేరాయనీ, కాని అది జెనీవా ఒప్పందానికి లోబడి వుందా లేక అందుకు భిన్నమా అనే వాదన యింకా సాగుతోందనీ తెలిపారు.

శ్రీ జస్వంతసింగ్ చైనా కూడ మిలిటరీ పరికరాలు పంపలేదా?

శ్రీ భూపేష్‌గుప్త ఆ మాట అమెరికా కూడ ఇంకా అనలేదేం!

సభాధ్యక్షులు మధ్యకు దేమీ వర్తమానం లేదు. ఆ విషయం ప్రధాన మంత్రే తెలియజేశారు.

ఢిల్లీలో దలైలామా కార్యకలాపాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

ఇటీవలనే మసూరీనుంచి ఢిల్లీకి చేరుకున్న దలైలామా వివిధ దేశాల రాయబారులతోను, రాజకీయ నాయకులతోను సంప్రదింపులు ఆరంభించారు. కలుసుకున్న వారిలో ప్రధాని నెహ్రూ, ఉపాధ్యక్షులు డా॥ రాధాకృష్ణన్ గాక ఇండియాలో బ్రిటిష్ హైకమిషనరు, జపాను, ఫిలిప్పైన్సు దేశాల రాయబారులు వున్నారు. రాజకీయ నాయకుల్లో ముఖ్యులు ప్ర. స. పా. నాయకులు శ్రీ కృపలానీ, వారి భార్య, కాంగ్రెసు కార్యదర్శి అయిన శ్రీమతి సుచేత కృపలానీ, కాంగ్రెసు అధ్యక్షురాలు ఇందిరాగాంధీ వున్నారు. వీరంతా తమ అనుతాపాన్ని మరోసారి దలైలామాకు తెలిపారనీ దలైలామా ఐరాసలో టిబెట్టు సమస్యను లేవనెత్తాలనడాన్ని సమర్థించారనీ, కరిపించారు [illegible] అంటున్నారు.

పి టి ఐ విలేఖరితో మాట్లాడుతూ టిబెట్టు సమస్య ఐరాసలో వచ్చినపుడు ఫిలిప్పైన్ ప్రభుత్వం బలపరచాలని తనతో దలైలామా అన్నట్లు, తాను యీ కోరికను తన ప్రభుత్వానికి తెలియజేస్తానని చెప్పినట్లు, ఇటీవల ఫిలిప్పైన్ ప్రభుత్వం దలైలామాను మాస్సేసే బహుమతి ప్రధానం చేయడంతో ఆ ప్రభుత్వ దృక్పథం స్పష్టమవుతున్న దనీ ఏ మయినప్పటికీ తమ స్వంత అభిప్రాయంలో దలైలామా కోర్కెను తన ప్రభుత్వం అంగీకరిస్తుందనే భావిస్తున్నానని ఫిలిప్పైన్ రాయబారి నేడు తెలిపారు.

కేరళలో ప్రదేశ్ కాంగ్రెసు అక్రమపాలన

కేంద్రం పరిశీలించాలని కృష్ణయ్యర్

ఎర్నాకుళం, సెప్టెంబరు 2

కేరళలో యిప్పుడు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ పరిపాలిస్తూ దని ప్రజలకు రుజువుచేయడానికి ప్రస్తుత ప్రభుత్వం చాల జాగ్రత్త వహిస్తోందని విమర్శిస్తూ, కేరళ మాజీ న్యాయశాఖా మంత్రి శ్రీ వి ఆర్ కృష్ణయ్యర్ నేడొక ప్రకటన చేశారు.

ఆయన ప్రకటనలో యింకా యీ విధంగా ఉంది.

శ్రీ పద్మనాభన్ విమోచనోద్యమాన్ని ప్రారంభిస్తే దానికి కాంగ్రెసు నాయకులు నాయకత్వం వహి [illegible] ఆ ఉద్యమ ఫలితంగా [illegible] పోతనుండి [illegible] బయట్దేరారు రాజ్యాంగబద్ధంగా ఎన్నికయిన ప్రభుత్వాన్ని రాజ్యాంగవిరుద్ధ చర్యలద్వారా కూలద్రోయడానికి జేఘుకు వెళ్ళినవారు ఈ కొత్త రాజకీయ బాధితులు ఈ రాజ్యాంగవిరుద్ధ చర్యల్లో పాల్గొన్నవారు చాలమంది ఇప్పుడు ప్రభుత్వోద్యోగాలకు దరఖాస్తులు పెడుతున్నారు.

గత ప్రభుత్వపు విధానాలన్నింటినీ, ఇప్పటిప్రభుత్వం తిరగతోడుతోంది. అప్పుడు ప్రమోషను చేయబడిన ఉద్యోగిని ఇప్పుడు మరల క్రిందకు దించుతున్నారు. ఇది వరకేర్పరుచబడిన కాలనీలను ఇప్పటి ప్రభుత్వం మూసివేసింది.

చాల అభ్యంతరకరమైన కేరళ ప్రభుత్వ విధానాన్ని కేంద్రం పరిశీలించి, దానిని దారిలో పెట్టాలి. గవర్నరు పెటుండి సాగిస్తున్న పరిపాలనలో జరిగిన ఉద్యోగుల అక్రమ ట్రాన్సుఫరుకోట్లను హోంశాఖ కేంద్రం దేశీయమంత్రిత్వశాఖ విచారించాలి.

ఈప్రభుత్వ అపాయకర ధోరణుపై ప్రభావంపడకపోయేఎన్నికలపై తీవ్రపడుతుంది. విమోచన మూకలకు ఉద్యోగులు భయపడిపోతే, వారు న్యాయంగా ఉండాలనుకున్నా, వారికి సాధ్యపడదు. ఒత్తిడి వలన కేంద్ర గవర్నరు కూడా పరిపాలనను ఏర్పరచ లేకపోవచ్చు. ఈ విషయాన్ని ప్రధాని నెహ్రూ పరిశీలించాలి.

అధికార భాషపై చర్చ

లోక్‌సభలో విభిన్న దృక్పథాలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 3

"హిందీని అధికార భాషగా చేయడానికి ముందు కొన్ని అత్యవసర చర్యలు తీసుకోవాలి, లేకపోతే దేశం మీద హిందీని రుద్దడం చాల ప్రమాద భరితం. ఇంగ్లీషు నుంచి ఒక భారతీయ భాషకు మార్పు జరగాలంటే ప్రథమ చర్యగా ప్రాంతీయ భాషను [illegible] చాలి" అని నేడు లోకసభలో శ్రీ [illegible]

ఇవాళ్టికూడ లోక్‌సభలో అధి[illegible] వైఖరి [illegible] సాగుతున్న చర్చ [illegible] అనేక రకాల అభిప్రాయాలను వెల్లడించారు (ఈ చర్చకు సంబంధించిన కొన్ని భాగాలను నిన్ననే యిచ్చాం.)

దక్షిణ భారతదేశానికి చెందినవారే గాక అస్సాం, పశ్చిమ బెంగాల్ సభ్యులు కూడ — ఏ ఒక పార్టీకి చెందినవారైనప్పటికీ — హిందీయేతర ప్రజలపైనే యీ భాషను రుద్దడాన్ని హిందీ ఉత్సాహపరులు మానుకోవాలని వాదించారు. తాము హిందీ భాషకు వ్యతిరేకులము కామనీ, కాని హిందీయేతరులు ఆభాషను నేర్చుకోవాలన్నా, ఎలాంటి అరయరికలు లేకుండా హిందీ ఉపయోగానికి మార్పు జరగాలన్నా ఒక కాలపరిమితి ఉండా నిర్ణయించరాదన్నారు.

ఇటీవల లోక్‌సభలో ప్రసంగిస్తూ 1965 అనంతరం గూడ హిందీయేతరులు కోరుకున్న కాలం హిందీతో బాటు ఇంగ్లీషుకూడ అనుబంధ భాషగా వుంటుందని శ్రీ నెహ్రూ ఇచ్చిన వాగ్దానాన్ని శ్రీమతి రేణుకారే (కాం), ఆంగ్లో-ఇండియన్ నాయకుడు శ్రీ ఫ్రాంక్ ఆంథోని, శ్రీ భరూచా (స్వ) మున్నగువారు హర్షించారు.

హిందీవాదుల అభ్యంతరాల్ని మధ్య ప్రసంగిస్తూ ప్రధాన మంత్రి చేసిన వాగ్దానంప్రకారం ఇంగ్లీషు అనుబంధ భాషగాచేస్తూ ప్రభుత్వమే తగు శాసనాన్ని చేయడానికి ముందుకు రావాలనీ, కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు హిందీని నేర్చుకుండాలనే సిఫార్సులను సవరించాలనీ, ప్రధాని వాగ్దానం అత్యుక్తమ రాజనీతిజ్ఞతయని శ్రీ ఆంథోని అన్నారు.

శ్రీ భరూచా (స్వ) ప్రధాని చేసిన వాగ్దానం చాల విశ్వాసంతో కూడిన సభవారంతా ఆమోదిస్తే యీ విషయమై ఇక తగాదాయే వుండదు. కాని కొందరు హిందీవాదులు యీ సభలో కోపోద్రేకాలతో ఉపన్యసించడం దక్షిణదేశ సభ్యులకు చాల బాధ కలిగించిన సంగతి గుర్తించడం అవసరం.

శ్రీమతి రేణుకారే (కాం) హిందీని ద్వేషించే ప్రతిఘటన తత్వాలు కాని కాశీభక్తులని, ఇతరులు దేశద్రోహులని హిందీ అభిమానులు భావించడం వారి ప్రయోజనాలకే [illegible]

[illegible] ప్రదేశం [illegible] రాజం తమకు ప్రత్యేక [illegible] పర్యాయిష్ [illegible] రాలి [illegible] అందరకు ఇంగ్లీషు కే వుండనిరంబరు 1 [illegible]

శ్రీ అశోక్‌మెహతా భాషా [illegible] ఏర్పరచుకున్న రాజ్యాంగ అంశాలను గౌరవించాలి. ఈ కమిటీ నివేదికను అమలు పరచడానికి ఆ అంశాలు మంచి వాతావరణాన్ని కలుగజేస్తాయి.

శ్రీ జగదీష్ అవస్థి (సోష) నేటినుంచే ఇంగ్లీషుస్థానంలో హిందీని ప్రవేశపెట్టాలి.

శ్రీ మధుర ప్రసాద్ మిశ్ర (కాం) విద్యామంత్రిత్వశాఖలో ఇంగ్లీషును బలపరచే స్వప్రయోజనపరులుండటం వల్లనే హిందీకి, ఇంగ్లీషుకు మధ్య తగాదాలు రేగుతున్నాయి. నిజానికి అలాంటి తగాదాలకు స్థానమే లేదు.

శ్రీ సురేంద్ర మహంతి (గణ), ఒక భారతీయ భాషే కేంద్ర భాషగా వుండాలని అంగీకరిస్తాను. కాని ఇంగ్లీషు అంటే ఎందుకు అంత ద్వేషాన్ని కల్పిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. హిందీ అంతటి ప్రాముఖ్యం ఇంగ్లీషుకు కూడ వున్నదనే నా అభిప్రాయం.

శ్రీ పి కె దేవ్ (కాం) ఇంగ్లీషు స్థానంలో ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టాలి. హిందీవాదులు ప్రధానమంత్రి ఇచ్చిన వాగ్దానాన్ని సన్మానించి, తమ మొండి ట్టుదలను విడనాడాలి.

శ్రీ నీలకంఠప్ప (కాం) హిందీ లోకి జరిగే మార్పుకు ఎలాంటి కాల పరిమితిని నిర్ణయించరాదని ప్రధాన మంత్రి చేసిన వాగ్దానం దేశంలోని వాగ్వాదాలన్నింటిని కట్టిపెట్టింది. చివరకు శ్రీ రాజగోపాలాచారివంటి హిందీ వ్యతిరేకికూడ ఆ ప్రకటనను హర్షించారు. కాని మరోసారి హిందీ ప్రాంతాలవారు యీకగాదాను రేపజూస్తున్నారు. వారి ఉద్దేశంలో మాత్రం ఒక కాల నిర్ణయం జరగాలని వున్నట్టు స్పష్టమవుతోంది. హిందీయేతరులలో విశ్వాసాన్ని కలుగజేసి, సుహృద్భావ వాతావరణ నెలకొనగలిగేందుకుగాను ప్రధానమంత్రి తాను చేసి ప్రకటన ప్రభుత్వ విధానంగా చేశారో, లేక ఒక అభిప్రాయంగా చెప్పారో సందర్భంలో నిర్ద్వంద్వంగా తేల్చి చెప్పాలి.

శ్రీ టి నాగిరెడ్డి (కమ్యూ) [illegible] "ప్రజాప్రకటన చాల [illegible] సభ్యుల వాదనలు మాత్రం ఆ సుహృద్భావ వాతావరణాన్ని కలుషితం చేశాయి. హిందీ అధికార భాష కాగలగడానికి ముందే కొన్ని పరిస్థితులు ఏర్పరచాలి. ప్రాంతీయ భాషలను రాష్ట్రాలలో ప్రోత్సహించాలి. హిందీవాదుల అనుమానం నాకేమీ బోధపడడంలేదు.

డా సుశీలనాయర్ (కాంగ్రెసు) హిందీ అధికారభాష అయినట్లయితే, పోటీలో ఓడిపోతామని దక్షిణ దేశీయులు భయపడడం నిరాధారం. ఇంగ్లీషును నేర్చుకోవడంలో అంత కాలమ్యాన్ని చూపినవారు హిందీని కూడ నేర్చుకోగలరు.

శ్రీమతి వేదకుమారి (కాం) అధికార భాష ఏది వుండాలనే విషయాన్ని హిందీయేతరులకే వదలివేయాలి. హిందీ ఇంకా "అసంపూర్ణ భాషగానే" వుంది. కొత్త పదజాలాన్ని ఇంకా చేస్తూనే వున్నారు. హిందీ తెలియనివారి మీద యీ "అసంపూర్ణ భాషను" రుద్దడంచేయరాదు. హిందీవాదులు "బుద్ధి" కలిగి మెలగాలి. 1965 నాటికి మార్పంతా జరిగి తీరాలనడానికి నేను వ్యతిరేకం. దక్షిణాన పాత కాలంలో హిందీలో మాటికి ఎనిమిది మార్కులు రావడమే కష్టాగావుంది. అలా టప్పుడు ప్రజలే నేర్చుకొని ప్రభుత్వోద్యోగాలలో పోటీకినిలవడం ఎసంభవం. మహుశా తగిన వ్యవధినిస్తే దక్షిణదేశీయులు పోటీలో స్వర్గశారనే భయం యీ హిందీ అభిమానులకు వున్నట్లుంది. కాలపరిమితితో గాని, మెజారిటీతో గాని దక్షిణభారతీయులమీద మీరు హిందీని రుద్దలేరు.

మాహాజాలా ఎప్పుడూ ఇంగ్లీషులోనే మాట్లాడుతూండే శ్రీ జె బి కృపలానీ నేడు హఠాత్తుగా హిందీలోకి దిగారు. పార్లమెంటు కమిటీ చేసిన సిఫార్సుల్లో ఏవీ నిర్దిష్టంగా లేవన్నారు. ఏ కొంచెమైనా మంచి వుంటే దాన్ని ప్రధానమంత్రి నీరుగార్చారని ఆరోపించారు.

చర్చ పూర్తికాకుండానే సభ రేపటికి వాయిదాపడింది.

అమెరికా చైనాను గుర్తించే సమస్య లేదు

ఐసెన్‌హోవర్ స్పష్టీకరణ

పారిస్, సెప్టెంబరు 3

అమెరికా ప్రభుత్వం కమ్యూనిస్టు చైనాను గుర్తించడం ఎన్నటికీ జరుగదని, అలాగే ఐరాసలో చైనా సభ్యత్వాన్ని కూడా అమెరికా వ్యతిరేకిస్తుందని అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ నేడిక్కడ ఇటలీ ప్రధాని సెగ్నితో జరిపిన సంభాషణల సందర్భంలో స్పష్టం చేశారు.

ఈశాన్య లావోస్ రాష్ట్ర రాజధానిని పట్టుకోడానికి విప్లవదళాల ప్రయత్నం

వియన్‌టెన్, సెప్టెంబరు 3

ఈశాన్య లావోస్‌లోని సామ్‌నూవా రాష్ట్ర రాజధాని సామ్‌నూవా పట్టణాన్ని కైవసం చేసుకొనే నిమిత్తం పాథెట్ లావో విప్లవదళాలు పెద్దఎత్తున కార్యక్రమానికి పూనుకున్నాయని లావోస్ ప్రభుత్వం నేడొక ప్రకటనలో తెలియజేసింది.

విప్లవదళాలు దక్షిణంగా పురోగమిస్తూండడంవల్ల లావోస్ రాజధాని వియన్‌టైను దక్కించుకోవడానికి రాచరిక ప్రభుత్వ సేనలు సర్వ యత్నాలూ చేస్తున్నట్లుకూడా మిలిటరీ అధికారులు తెలుపుతున్నారు.

భారత-చైనాల మధ్య సంబంధాలు చెడరాదు

గుజరాత్ కమ్యూనిస్టుపార్టీ నాయకుని ప్రకటన

సూరత్, సెప్టెంబరు 3

"భారతదేశంపైకి ఎటువైపు నుండి దాడి వచ్చినా దానిని ఎదిరించి నిలబడాలనేదే కమ్యూనిస్టు పార్టీ దృక్పథం. అయితే భారత-చైనాల మధ్య సరిహద్దులు యింకా నిర్ణయించబడలేదు. అయితే దీని అర్థం కేవలం సంపదల ఉల్లంఘనకు దారితీసే ఎట్టి ఘటనలను తక్కువ అంచనా వేయడం లేదు. ప్రస్తుత అనవసరపరిస్థితి అంతం కావాలనే కమ్యూనిస్టుపార్టీ వాంఛ కూడా" అని గుజరాత్ కమ్యూనిస్టు పార్టీ సంయుక్త కార్యదర్శి శ్రీ ఠాకూర్‌భాయ్ సా నేడొక ప్రకటనలో చెప్పారు.

"భారత - చైనా మిత్రత్వాన్ని సహించలేని కొన్ని వర్గాలు కొన్ని ప్రస్తుత పరిస్థితులను అవకాశంగా తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి.

భారత - చైనాల మధ్య స్నేహ సంబంధాన్ని చెడగొట్టే ప్రయత్నాలన్నింటిని ఎదుర్కోవాల్సిన అవసరం వుంది" అన్నారు.

సవరణ

విశాలాంధ్ర, ఆగస్టు 28 వ తేదీ సంచిక 2 వ పేజీలో రాయప్ప రోజీ వలో అదనపు సీరు, అనే శీర్షికతో ప్రకటితమైన వార్తలో కొన్ని పొరపాట్లు దొర్లినవి. ఆ వార్తను ఈ క్రింది విధంగా చదువుకోవాలి.

తీర్మానం ప్రవేశపెట్టిన శ్రీ రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ అదనపు నీరుదేరిన విషయమై సంగిత్వా ఇలా అన్నారు.

"చెయ్యేరుకట్టను అక్రమించి కట్టాలు చేయించుకున్న భూస్వాములు కుప్పారావుస్వామి, భూములు అదనపు నీటిలో మునిగిపోయిన అందుకే చెయ్యేరుమూలను తెరచి నీటిని వదలివేయించాలని ఆయన ప్రయత్నిస్తున్నారు. అలా చేసే ఆయకట్టు ముఖ్య భాగంలోని పచ్చపైరు దెబ్బతింటుంది. కనుక భూములుగూడా అదనపు నీరు వదలకుండా చూడాలి."

జరిగిన పొరపాటుకు చింతిస్తున్నాము.

సంపాదకుడు

గూడూరు తాలూకా యన్. జి. వో. ల సభ

గూడూరు, ఆగస్టు 30

గూడూరుతాలూకా యన్ జి వో ల, ఉపాధ్యాయుల, కాల్టన తరగతి ఉద్యోగుల సమావేశం ఆంధ్రప్రదేశ్ యన్ జి వో ల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ శ్రీరాములుగారి అధ్యక్షతను ఆగస్టు 24 న యిక్కడ జరిగింది

శ్రీ శ్రీరాములుగారు సభలో ఉపన్యసిస్తూ, యిటీవల జరిగిన పూనా మహాసభ తెలుపు ఉద్యమంలో పాల్గొనని ఉద్యోగుల ... యింక్రిమెంటు యిప్పిస్తూ ద్వారా ఉద్యోగులలో చీలికలు తేవాలని ప్రభుత్వం ఎత్తును విశదీకరించారు

ప్రదేశ్ పౌర గ్రంథాలయాల బిల్లుపై గోష్ఠి

కటుపల్లి, ఆగస్టు 31

ఆంధ్రప్రదేశ్ గజెట్ లో జూలై 25 వ తేదీన ప్రకటింపబడిన ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయాల బిల్లును పరిశీలించే నిమిత్తం శాసన సభ సమావేశం కాబోయే ముందు, దీనిపై వాదప్రతివాదములతో గోష్ఠి ఏర్పాటు చేయాలని ప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్య నిర్వాహకవర్గ సమావేశంలో నిర్ణయించారు

ఈ సమావేశం ఆగస్టు 28 వ తేదీన సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారి అధ్యక్షతను జరిగింది

దివి తాలూకా ఓటర్ల చిత్తు జాబితాలు

కర్ణాటక సంగీతంలో ప్రాథమిక పోటీ

రేడియో

ఆదివారం సెప్టెంబరు 6

విజయవాడ

హైదరాబాద్ - (బి)

ఆహార వారం

రాష్ట్రం నలుమూలలా ఆకలి యాత్రలు

అధిక ధరలను ఇంకెంతమాత్రం భరించలేమని ప్రజల ఆవేదన

ఏలూరు, సెప్టెంబరు 1

ఏలూరు తాలూకా కమ్యూనిస్టు పార్టీ, పట్టణ కమ్యూనిస్టు పార్టీ, పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిలు, తాలూకా వ్యవసాయ కార్మికసంఘాల నాయకత్వాన ఆగస్టు 31 న పరిసర గ్రామాల వ్యవసాయ కార్మికులు, రైతులు, జూట్, ఫ్యాక్టరీ కార్మికులు, మునిసిపల్ కార్మికులు కలసి ఏలూరులో గొప్ప ఊరేగింపు చేశారు

కమ్యూనిస్టు, వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు శ్రీ యలమర్తి వెంకటేశ్వరరావు, చిలుకూరి ... , గారపాటి సత్యనారాయణ, ... ఊరేగింపుకు నాయకత్వం వహించారు

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరుగారి కార్యాలయానికి వచ్చి వారి పి ఎ గారికి మెమోరాండాన్ని సమర్పించారు

ప్రతి 500 కుటుంబాలకు ఒక చౌక డిపో ఏర్పాటు చేయాలని, ...

వరంగల్ బీడి కార్మికుల సమ్మె

సిద్దిపేట తాలూకాలో ఆకలియాత్రలు

కార్యకర్త-చైనా సరిహద్దు పై రాజాజీ

పిఠాపురంలో

పోలవరంలో

పొన్నూరులో

సోంపేటలో

అమలాపురంలో కార్మికుల సమ్మె

ఆదిలాబాద్ లో



నరసరావుపేటలో ఆకలి యాత్రా దృశ్యం

ఆకివీడు పరిసరగ్రామాల్లో వరదల ఉధృతం: పైర్లముంపు

అనేక గ్రామాలు జలమయం

ఆకివీడు, ఆగస్టు 31

ఈమధ్య ఎడతెరిపిలేకుండా కురిసిన వర్షాలవల్ల, చినకాపవరం వరద వైపు నుంచి వచ్చే మురుగువల్ల, తమ్మిలేరు, అక్కిలేరు, బుడమేరు, రామిలేరు, ఎర్రకాలువ వగైరాలు పొంగి మురుగునీరంతా కొల్లేరులోకి వచ్చి పడుతున్నది ఈవిధంగా వచ్చిన ముంపువల్ల ఉధృతమైన వరదలు వచ్చి, ఆకివీడు మాదివాడ, గుమ్ములూరు, చినకాపవరం, పెదకాపవరం, తోరటూరు, అప్పారావుపేట, కోళ్లపర్రు, సిద్దాపురం, ధర్మాపురం, దుంపగడప, అయిభీమవరం, చెరుకుమిల్లి, ఏలూరుపాడు, జువ్వలపాలెం, పాతిళ్ళమెరక, కలవపూడి, కొట్టాడ మొదలగు అనేక గ్రామాలలో వేలాది ఎకరాల వరిపైర్లు నీళ్ళలో పూర్తిగా మునిగిపోయినవి పైర్లమీదుగా పడవలు ప్రయాణం చేస్తున్నవి

కోళ్లపర్రు, అయిభీమవరం, చెరుకుమిల్లి, ఏలూరుపాడు గ్రామాల రైతులు అందరూ కలసి పెద్ద పెద్ద కట్టలు వేసుకొని వారి కాలువ పొలాలను ...

అధికవర్షములవల్ల పెద్దచర్యకు కట్ట పూర్తిగా దెబ్బతిన్నది దీనికి గండి పడే ప్రమాదం వుంది. ఈ విషయాన్ని ఆగస్టు 24 వ తేదీన అధికారులకు తెలియపరచడం యివ్వబడింది కాని ఇంతవరకు ఎట్టిచర్య తీసుకోలేదు

చెక్యలో భాగంనుంచి కట్టమధ్యన సన్నని పూట ప్రవహిస్తున్నది అందువల్ల ... వెదురుభాగాన మట్టి అంతా పడిపోయింది

ఖర్గపూర్ లో ఆహార ఉద్యమం

ఖర్గపూర్, ఆగస్టు 31

పశ్చిమ బెంగాల్ అంతటితో పాటు ఖర్గపూర్ లోకూడ ఆహార ఉద్యమాన్ని అణచివేయడానికి పోలీసులు పూనుకొన్నారు

ఆగస్టు 24 వ తేదీన అరుగురు కమ్యూనిస్టుపార్టీ సభ్యులను శ్రీ భూపేన్ ...

వేంద్ర, మొగల్లు పొలాలు జలమయం

సర్కిల్ ఇనస్పెక్టర్ అరెస్టు విడుదల

చినుకుండచెర్వుకు గండిపడే ప్రమాదం

ఇల్లెందులో

చిత్తూరు మునిసిపల్ కార్మికుల సమ్మె

చేనేత కార్మికుల ప్రదర్శనం

సభలు సమావేశాలు

బహిరంగసభ

11-9-59 (సా॥ 5 30 లకు) విజయవాడలో

కేరళ మాజీ ముఖ్యమంత్రి

శ్రీ ఇ యమ్ యస్. నంబూద్రిపాద్ ఉపన్యసిస్తారు

సభాధ్యక్షులు

ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి

శ్రీ చండ్ర రాజేశ్వరరావుగారు

పోలవరం పంచాయతీ ఎన్నికలు

"ఐక్య రాజకీయ కమిటీ" విజయం

పోలవరం, సెప్టెంబర్ 1

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం పంచాయితీ ఎన్నికలలో "ఐక్య రాజకీయ కమిటీ" విజయం పొందింది.

ఆగస్టు 30 న ఎన్నికలు జరిగాయి గ్రామంలో ప్రముఖులు, వివిధ రాజకీయాభిప్రాయాలు కలవారు, కమ్యూనిస్టుపార్టీ కలిసి "ఐక్య రాజకీయ కమిటీగా" ఏర్పడి పోటీచేశారు వ్యతిరేకంగా కాంగ్రెసువారు పోటీ చేశారు

మొత్తం 11 స్థానాల్లో ఐక్యరాజకీయ కమిటీకి 10 స్థానాలు ఏకగ్రీవ ... మెజారిటీతో లభించాయి మిగిలిన ఒక స్థానాన్ని కాంగ్రెసు గెలిచింది

ఫలితాలు ప్రకటించగానే వందలాది ప్రజలు ఐక్య రాజకీయ కమిటీ అభ్యర్థులను ఊరేగించి సన్మానం చేశారు

(కమ్యూ), షేక్ మస్తాను (కమ్యూ), ఘంటా వెంకటేశ్వరరావు, రామసుబ్బారావు, మల్లాది ..., గోగినేని లక్ష్మీనరసమ్మగార్లు ఎన్నిక అయ్యారు

వీరవాసరం

పశ్చిమ గోదావరిజిల్లా వీరవాసరం పంచాయితీ ఎన్నికలలో ... అభ్యర్థులు గెలుపొందారు

శ్రీయుతులు ఎర్రంశెట్టి భద్రయ్య, ...

పే కేరు

కోవూరు

గూడవల్లి

కావలెను

మా కాలువలు విక్రయించుటకు పార్ట్ టైము ఏజెంట్లు కావలెను వివరములకు ఉచిత సాంపిల్సుకు యీ క్రింది వారికి వ్రాయండి

GIRSON KNITTING WORKS,
LUDHIANA 101

ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ... మరియు శ్రీరాములుగారి భార్య ... తెలియజేయునది ఏమనగా నా అత్తగారు మరియు ఎల్లమ్మ అను అచ్చమ్మ సుమారు 70 సం॥ వయస్సు కలదు ... రోజులనుండిన్నీ ... ఏర్పడి స్మారకము లేకుండా ...

(శేటు) మరియు శ్రీరాములుగారి భార్య ...

5, పాతబస్తీ, విజయవాడ-1



డయమండ్ రబ్బర్ వర్క్స్ ప్రైవేట్ లిమిటెడ్

ఐరాసలో భారత ప్రతినిధి వర్గనాయకుడు: శ్రీ కృష్ణమీనన్ వుంటారని నెహ్రూ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ఐక్యరాజ్య సమితి సమావేశంలో పాల్గొనున్న భారతదేశ ప్రతినిధి వర్గానికి రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్‌ను నాయకుడుగా నియమించామని ప్రభుత్వ కార్యక్రమంలో ఏవిధమైన మార్పు చేయవలసిన కొత్త రిస్థితి లేవ్వదలే ని ప్రధాన మంత్రి నెహ్రూ నేడు లోక్‌సభలో ప్రకటించారు

ప్రస్తుతసమయంలో రక్షణమంత్రిని మూడు నెలలపాటు విదేశాల్లో పని చేయడానికి పంపించడము విశేషమేనా...

కేరళ రైతు రుణ విమోచన చట్టం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

కేరళ ప్రభుత్వం అమలు జరిపిన రైతు రుణ విమోచన చట్టం, రైతులకు అప్పులిచ్చిన బ్యాంకులకు వర్తింపచేయకూడదని కేరళ బ్యాంకుల సంఘము, కొచ్చిన్ బ్యాంకర్ల...

పోచంపాడు ప్రాజెక్టు నివేదిక

ఆంధ్ర ప్రభుత్వం ఇంకా పంపనే లేదట !

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

'పోచంపాడు ప్రాజెక్టు నివేదిక ఆంధ్ర ప్రదేశ్ ఛీఫ్ ఇంజనీయరు నుండి వచ్చిందికాని, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నుండి దీనికి సంబంధించిన నివేదిక యింకా చేరలేదు అని ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ వి టి కృష్ణమాచారి ఈ ప్రాజెక్టు గురించి నేడు తనవద్దకు రాయబారం వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ పార్లమెంటు సభ్యులతో అన్నారు

అడినోవర్‌కు పాశ్చాత్య దేశాల మద్దతు

కృశ్చేవ్ విమర్శ

న్యూయార్క్, సెప్టెంబరు 8

సైనికవాదం అవలంబిస్తున్న పశ్చిమ జర్మనీ ప్రధాని అడినోవర్‌కు పాశ్చాత్య దేశాలు మద్దతిస్తున్నందువల్లనే, నేటికీ పాశ్చాత్య దేశాలకూ సోవియట్ యూనియన్‌కూ మధ్య ఒక ఒడంబడిక కుదరకుండా వున్నది

'విభిన్న ఆర్థిక రాజకీయ వ్యవస్థలు...

భాక్రాడాం ప్రమాదం

'భాక్రా డాం నష్టం కోట్ల సంఖ్యలో వుండదు'

న్యూఢిల్లీ సెప్టెంబరు 8

"భాక్రాడాంవద్ద జరిగిన ప్రమాదం వల్ల జరిగిన నష్టమెంతో ఖచ్చితంగా చెప్పడం కష్టమే కాని ఆ నష్టం కోట్ల సంఖ్యలో వుండదని చెప్పగలను" అని కేంద్ర నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖా మంత్రి హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీం నేడు లోక్‌సభలో చెప్పారు

ఈ నష్టం 6, 7 కోట్లు ఉండవచ్చునని...

పత్రికలకు న్యూస్ ప్రింట్ కోటాలు

వివక్ష చూపుతున్నట్లు రాజ్యసభలో ప్రశ్నపరంపర

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

ఏ ప్రాతిపదిపై వార్తాపత్రికలకు న్యూస్‌ప్రింట్ కోటాను మంజూరు చేస్తున్నారన్న విషయమై నేడు రాజ్యసభలో పలువురు సభ్యులు ప్రశ్నలు వేశారు

కలకత్తా దిన పత్రిక "జనసేవక్" (కాంగ్రెసు) విషయమై శ్రీ భూపేష్ గుప్త అడిగిన ప్రశ్నకు పరిశ్రమలమంత్రి శ్రీ మనూభాయిషా జవాబు చెబుతూ ... 14000 ...

...కలకత్తాలో న్యూస్‌ప్రింట్ వ్యాపారం ముమ్మరంగా సాగుతున్నట్లు సాయంత్రం ఆ పత్రిక ఆఫీసుకు వెళ్లితే ఎవ్వరికైనా అర్థం కాగలదని కూడా శ్రీ భూపేష్‌గుప్త అన్నారు

శ్రీ టి యస్ పట్టాభిరామన్ (కాంగ్రెసు) కొత్తగా ప్రారంభించిన దిన పత్రికలకు ఏ సూత్రాన్ని అనుసరించి న్యూస్ ప్రింట్ కోటాను మంజూరు చేస్తారు?

కలకత్తా కాల్పులు

బెంగాల్ పరిస్థితి

కేంద్ర మంత్రివర్గం సమాలోచనలు

[విశాలాంధ్ర విలేఖరి]

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

'పత్రికాసమితి' స్థాపించే సమస్య లేదు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

'పూర్తి సర్వే జరక్క పోయినా మాక్-మోహన్ లైను సరైనదే'

శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

అయితే చైనా-భారత దేశాల మధ్యనున్న సరిహద్దు ప్రాంతమంతా పూర్తిగా సర్వే చేయబడనిమాట వాస్తవమేనని ఆయన ఒప్పుకున్నారట

బొంబాయి రాష్ట్ర విభజన సమస్య

మళ్లీచర్చకు రావడం ఖాయమేనని చావన్

బొంబాయి, సెప్టెంబరు 8

... సమస్యను తిరగ దోడవలసిన అవసరమని నేను భావిస్తున్నాను" అని శ్రీ చావన్ ఇటీవల జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో తెలియజేశారట

భారత-చైనాసరిహద్దు ఘటనలు

బ్రిటిష్ ప్రభుత్వ వైఖరి

లండన్, సెప్టెంబరు 8

భారత చైనా సరిహద్దు సంఘటనల విషయంలో చైనా 'దాడు లను' బ్రిటిషు ప్రభుత్వం ఖండిస్తోందని బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకడిక్కడ చెప్పారు

లావోస్ పరిస్థితిపట్లకూడ బ్రిటన్ చాలా ఆందోళన చెందుతోందని ఆయన తెలియజేశారు

నాగార్జునసాగర్ కార్మిక వివాదం

కార్మిక నాయకులకు ముఖ్యమంత్రి హామీ

రేపటినుండి కంట్రాక్టర్లు కూలీలను పనిలోకి తీసుకొనేలా చూస్తానని వాగ్దానం

హైదరాబాద్, సెప్టెంబరు 2

సైనిక సహాయంపై లోక్‌సభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 8

వివాదాస్పద బిల్లు : శ్రీ భూపేష్‌గుప్త ప్రతిపాదన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 1

భారత పార్లమెంటుకు, ... లకు జరిగే ఎన్నికలకు సంబంధించిన ప్రజా ప్రాతినిధ్య చట్టానికి రాజ్యసభ సభ్యులు శ్రీ భూపేష్‌గుప్త ఒక సవరణను ప్రతిపాదించారు ఇదొక బిల్లు రూపంలో వుంది దీన్ని కేంద్ర ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించారు

కేంద్ర కిసాన్ సభ సమావేశం వాయిదా

హైదరాబాద్, సెప్టెంబరు 8

పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెలలో, 15 నుండి 17 వరకూ జరగవలసిన కేంద్ర కిసాన్ కౌన్సిలు, కిసాన్ కమిటీ సమావేశం, కాలనిర్ణయం లేకుండా వాయిదా వేసినట్లుగా అఖిలభారత కిసాన్ సభ ఉపాధ్యక్షులు శ్రీ నండూరి ప్రసాదరావుగారు తెలియ జేస్తున్నారు (వి వి)

సికింద్రాబాద్-ద్రోణాచలం రాత్రి రైళ్ళ నిల్పివేత

హైదరాబాద్, సెప్టెంబరు 8

ఒరిస్సా అసెంబ్లీలో ప్రతిపక్షాల వాకౌట్

భువనేశ్వర్, సెప్టెంబరు 8

హింద్ సైకిల్స్ లిమిటెడ్

వారు

ఆంధ్ర స్టేటునకు

తమ సోల్ డిస్ట్రిబ్యూటర్లు గా

హిందుస్తాన్ డీలర్సు లిమిటెడ్

కెంపెగౌడరోడ్,

బెంగుళూరు - 9

వారిని 1959 నుండి

నియమించినారని

సంతోషముతో

తెలియజేయుచున్నారు.

హింద్ సైకిల్స్ లిమిటెడ్, 250, వార్లి, బొంబాయి-18

మిర్చిపైరు ప్రారంభమగుచున్నది అందు కీటక, తెగుళ్లను అరికట్టుట తెలిసికొనుడు

మిరప ఆకు ముడత, కొరివి తెగుళ్లకు

మైకోసేన్-డి 05 పొడిని (బి హెచ్ సి-5%) గాని

'మైకోసేన్-డబ్ల్యు-50 (బి హెచ్ సి - 50%)

నీళ్ళమందును గాని వాడుడు



మిరపకాయ మడులయందు కలుగు మాగుడు తెగులునకు, తోటయందు కలుగు పండ్ల కుళ్లు తెగులునకు చెట్లను కమ్ము బూడిద తెగులునకు 'మైకాప్ డబ్ల్యు-50' (మైలుతుత్తి సంబంధమున తయారుచేయబడిన దివ్యౌషధం -50%) నీళ్ళ మందును వాడుడు

బూడిద తెగులునకు 'మైకో 999'

(హెప్టక్లోర్ గంధకము మందును) కూడ వాడవచ్చును. ఇతర వివరములకు ఈ క్రింది చిరునామాకు వ్రాయుడు



మైసూరు యిన్‌సెక్టిసైడ్సు కంపెనీ

పోస్టు బాక్సు నెంబరు 1885

31-A మౌంట్ రోడ్,

మద్రాసు - 2

ఆంధ్రదేశమున జిల్లా ఏజంట్లు, ... — రాజమండ్రి ... 18/226, ... రాజమండ్రి

సంపాదకవర్గం: ... (అధ్యక్షులు), ... విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, ... విజయవాడ-2